# భూ త ద య

వేూనేజరు యిస్తున్న మూడు పదిరూపాయల కాగితాలు చూస్తుంటే
ారాయణకు వొళ్లు గగుర్పొడిచింది. నెత్తురు వుప్పెనలాగా బుసబుసా
ాంగింది. కళ్ళు చెమ్మగిల్లినై. కంఠం జీరపడింది. పాపం నాలుగు సంవత్స
ాలకు చెలువుగా ఇవ్వాళే మాత్రమే నారాయణ ముప్ఫయ్ రూపాయలు
ొక్క_సారిగా చూడగలిగాడు. అంటే వేలకువేల రూపాయల్ని సిల్కు_
ాల్ఫిల్లోనూ, కోటుల్లోను, పర్సుల్లోనూ అతను చూడకపోలేదు. అతని
తికి వొచ్చిందిమాత్రం ఇవ్వాళే; అంతవరకూ నిజం.

ఈ నాలుగు సంవత్సరాలూ నారాయణ యమయాతనలు పడ్డాడు.
ాటికీ గుడ్డకూ మొహంవాచాడు. అద్దె ఇవ్వలేకపోయినందుకుగాను చాలా
ార్లు యజమానులచేత కుండాచట్టి బైట పడేయించుకొన్నాడు. పాపం అతని
ా పట్నంలో వుండడానికి కొంప దొరక్కుండాపోయింది చివరికి.

దురదృష్టవశాత్తూ నారాయణ భార్య గొడ్డుబోతురాలుగాదు. ఆవిడ
ాపరానికొచ్చిన ఏణ్ణర్థంలోపలే వొక జీవిని భూమిమీదికి దించింది.
ఱొకదాన్ని కొన్నివారాలలో దింపబోతూవుంది. నారాయణకు సంపా
ంచడం చాతగాదు. మోసంచేయడం చాతగాదు. కనీసం అతనికి నాలు
కరాల పొలమయినా లేదు. నారాయణ తండ్రి చాలా తెలివయినవాడు.
త్తార్జితం తింటూ తనకొడుకు సోమరిపోతుగాకుండా ఆయన చనిపోయే
ాటికి జాగ్రతపడగలిగాడు. అంతేగాదు; భారతదేశపు నగ్నస్వరూపాన్ని
ొడుక్కు చూపించాలనుకున్నాడల్లేవుంది. రెండువేలు అప్పుచేసి మరీ చచ్చాడు.
యితే వొకటి. ఇల్లొకటిమాత్రం వొదిలిపోయాడు. తండ్రి చచ్చినరోజున
ాకీకింద ఇల్లు జమకట్టి గుండెలమీది బరువు దించుకొన్నాడు నారాయణ.

నారాయణ అత్తవారు దరిద్రులు. అతనిమామ యాయవారంచేసే
ాడు. కాపరాని కొచ్చేటప్పుడు పార్వతి నిరాభరణ సుందరి. పీళ్ళుపెట్టిన
ొమిదివందల సొమ్మూ ఆ పెద్దమనిషి వూరిబైట పాటిదిబ్బకు అప్పగించాడు.
ొమ్మునుగురించి నారాయణ తండ్రే చాల గొడవచేశాడు. వియ్యంకుణ్ణి

చెప్పుతో కొట్టబోయ్యాడు. 'డబ్బుతోసహా వోస్తేనే నాయింటో కాలు బెట్ట'మని పార్వతితో అన్నాడు. పార్వతి ఏడ్చింది. తండ్రి చేసినతప్పుకి తను శిక్ష అనుభవించాలిసొచ్చింది. తండ్రిని సర్దేటప్పటికి నారాయణ జావయిపోయినాడు.

ఉద్యోగంకోసం నారాయణ పట్నం చేరుకొనేప్పటికి అతనివద్ద పాతిక రూపాయలకంటే ఎక్కువ లేవు. నెలకు తొమ్మిది రూపాయల అద్దెమీద వొకపూరికొంప వూరికి దూరంగా సంపాదించడం సులభంగాదనే విషయం నారాయణ అనుభవంమీద తెలుసుకోగలిగాడు. వారంరోజులకల్లా అతను 'ఈ పూట' తిండినిగురించి ఆలోచించవలసొచ్చింది. 'డికెన్సు' నవలలు, 'షా' నాటకాలు; 'మొపాసా' కథలు అతన్ని రెండు నెలలు బొటాబొటిగా పోషించినయ్. ఫౌంటెన్ పెన్ను మూడురోజులు కారంమెతుకులు పెట్టింది.

అదృష్టవశాత్తూ నారాయణ కమ్యూనిస్టుకాదు. కనీసం వాళ్ళ స్నేహమయినా అతనికిలేదు. మార్క్సు పుస్తకాలుగానీ, రష్యా సంగతి గానీ అతనికి తెలీదు. తన దరిద్రానికి, ఆకలికీ, దుఃఖానికీ సమాజవిధానమే కారణమని గూడా అతనికితెలీదు. ఎన్నో తరాలనుంచీ వొస్తున్న కర్మ సిద్ధాంతంతాలూకు రక్తం అతనిలో చాలా వుంది. తన స్థితి కంతటికీ కారణం కనిపించని భగవంతుడిమీదికి నెట్టాడు. 'నారాత' అని నుదుటిమీద కొట్టుకొన్నాడు.

పార్వతికి దరిద్రం అనుభవించడం అలవాటు. చిన్నతనంలో అనేకసార్లు రెండేసిరోజులు అన్నం లేకుండావుంది. ఒక్కచీరెతో సంవత్సరం గడిపింది. కానీ ఇల్లాంటి దరిద్రంమాత్రం కాదు. దానికీ దీనికీ చాలా భేదమున్నదని పార్వతికి తెలుసు. మురికి ప్రదేశంలో వుండడంవల్ల పార్వతికి జబ్బుచేసుకొచ్చింది. అందులో నీళ్లాడే రోజులు. బలమయిన మందులు వాడవలసిన అవసరం ఎంతయినావుంది. ఆ సంగతి నారాయణకు తెలియకపోలేదు. అతనికి భార్య ఆరోగ్యంగా వుండాలనే వుంది. మరి.....?

తన స్థితి నంతా చెప్పి వొక గుమాస్తాదగ్గిర పావలా సంపాదించాడు. వొక జర్నలిస్టు అతని "కథ"విని పోస్టల్ స్టాంపులకోసం వుంచుకొన్న చిల్లర ఇచ్చాడు. ఒక విద్యార్థి మూడణాలు యిచ్చాడు. నారాయణ కుటుంబాని

ొక రోజు చాలు. వాళ్ళతో తన కథ (?) చెబుతున్నప్పుడు నారాయణ భిమానపడ్డాడు. తల నరికేసినట్లయింది. కళ్ళమ్మట నీళ్ళొచ్చినయ్.

ఆ తెల్లవారి మళ్ళీ మామూలు. యాచన తప్పలేదు. దీనివల్ల అతని వితం గడవనిమాట నిజమే. చావుబతుకుల మధ్య మార్జిన్ కావాలంటే డుక్కునేవాళ్ళ జీవితంలో దొరుకుతుంది. నారాయణ చాలాకాలం ఆ ార్జిన్ మీదినుంచి కదలలేకపోయాడు. ఈ లోపుగా అతనిభార్య వొక ారి ప్రసవించింది. అయిదుసార్లు చావలేక బతికింది, అతను అనేకసార్లు ంపల్లోంచి వెళ్ళగొట్టబడ్డాడు.

నారాయణదృష్టిలో అతని అదృష్టం వెలుగుచూసింది. వొక ంబాయి కంపెనీలో నెలకు ముప్ఫయ్ రూపాయల పని దొరికింది. నారా ణకళ్ళకు రోలర్లాగావున్న సేట్ భగవంతుడల్లే కనిపించాడు. ఆనాటి త్రి పార్వతికి నిద్రబట్టలేదు. నారాయణకు అంతకుముందే లేదు.

ఒకటో తారీఖున మేనేజరు ముప్ఫయిరూపాయ లిచ్చాడు. వాటిని స్తుంటే నారాయణకు వొళ్ళు గగుర్పొడిచింది. నెత్తురు వుప్పెనలాగా బుసపొంగింది. కళ్ళు చెమ్మగిల్లినై. కంఠం జీరపడింది. వొణుకుతూ టిని తీసుకొని బైటికొచ్చాడు.

చాలామంది ముష్టివాళ్ళు అతని చుట్టూమూగారు. భారతదేశ నగ్న రూపాలు. సంఘంకక్కిన వెధవలు (?)-వొకడికి కాళ్ళులేవు. వొకడికి ళ్ళులేవు. వొకడు కుష్ఠురోగి. వొకతె గర్భిణి. ఈ గర్భాలుగూడా ద్రులకే ఎక్కువ. ఎండిపోయి బొమికెలగూడులా కుసుకుసులాడు న్నారు. తోటిగుమాస్తాలు వాళ్ళని ఈగలు తోలినట్లు తోలిపోతున్నారు. రాయణ పోలేదు. పోలేదుగూడాను. అతను నిన్నటిదాకా బతికింది వాతావరణంలోనే. ఇంతలోకే ఆ వంకరటింకర కాయా లేమిటోనని సందే పడనక్కరలేదు. వాళ్ళ జీవితం ఎటువంటిదో నారాయణకు క్షుణ్ణంగా ుసు. ఆకలికి ఎంత శక్తివుందో అనుభవపూర్వకంగా నారాయణ తెలుసు న్నాడు.

తనదగ్గర నోట్లల్లో వొకదాన్ని చిల్లరగామార్చాడు. ముష్టివాళ్ళకి ా చొప్పున యిచ్చాడు. రెండణాలు ట్రాం చార్జీకిం దయిపోయినయ్.

అతను మలుపు తిరుగుతున్నాడు. ఇరవైఏళ్ళ ఆడది కనిపించింది. నల్లగా
బక్కగావుంది. కొంకరబోయిన మొఖం దాని జీవితాన్ని దాచలేదు
మొగుడు మిలిటరీలో కెళ్ళి మూడుసంవత్సరా లయింది. రెండేళ్ళ కొడు
కొకడున్నాడు. ఇదిచాలు దాని బతుకు తెలుసుకోడానికి. కూటికోసం
అది రోజు కొకణ్ని 'ప్రేమిస్తుంది'.

నారాయణ దానిచేతిలో మూడు రూపాయిలుంచి చరచరా ముందుకు
సాగాడు. వొక ముష్టిపిల్లాడికి అర్ధరూపాయిచ్చాడు. నారాయణ తే
పోతూ నడిచాడు. దానం చేయడం తన శక్తికిమించినపనని నారాయణకు
తోచలేదు. 'ఎవ్వరూ ఇవ్వకపోతే ఈ నాలుగు సంవత్సరాలూ నా గ
తేమవును ?' అనుకొన్నాడు.

పార్వతి చేతి కిచ్చాడు మొత్తండబ్బు. లెక్కబెట్టింది. ఇరవై
రూపాయల ఆరణాలు. జీతం ముప్పయ్యని పార్వతికి బాగా జ్ఞాపకం
నారాయణ్ణి అడిగితే చెప్పాడు. పార్వతి రుసరుసలాడింది ఆమాట విని

'ముప్ఫయ్ రూపాయల్లో కూటికీ. గుడ్డకూగాకుండా ఇట్లా దుబారా
చేస్తే ఎట్లా? దేశంలో తిండిలేనివాళ్లు చాలామంది వున్నారు. వాళ్ళందరినీ
మీరు పోషిస్తారా ఏమిటి? ఇందులో పదిహేను రూపాయలు ఇరుగుపొరుగ
వాళ్ల కియ్యాలి. జీతంరాగానే ఇస్తానని తెచ్చాను. ఈ నెలరోజులు
ఎట్లా గడిచిన య్యనుకొన్నారు? మిగిలిన ఐదు రూపాయిలతో నెలరోజులు
ఎట్లా గడపాలో నా కర్థంకావడంలేదు' అన్నది పార్వతి.

—o—